


# మన దునియా

Our News Our World

RNI Number TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

మన దునియా

9490056011,9603969335




సంపుటి : 3 | సంచిక : 312 | జూలై 10 శుక్రవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


# ఫిజిక్స్ వాలాకు తొత్తుగా మారిన డిఐఈఓ..!

**ఫిజిక్స్ వాలా అంటే డిఐఈఓకు అమితమైన ప్రేమ..!**

**అనుమతులు లేకుండా విద్యా వ్యాపారానికి తెరలేపిన ఫిజిక్స్ వాలా విద్యాఫీట్ యజమాన్యం...**





**మన దునియా/హనుమకొండ ప్రతినిధి:**

హనుమకొండ నగరం నడి ఒడ్డున నక్కలగుట్ట ప్రాంతంలో విద్యాపీట్ అకాడమీ ఫిజిక్స్ వాళ్ళ జూనియర్ కాలేజ్ పేరుతో ఫిజిక్స్ వాలా యజమా న్యం విద్యా వ్యాపారానికి తెరలేపింది ఎలాంటి అనుమతులు లేకుండా ఇంటర్మీడియట్ విద్యార్థులను చేర్చుకొని క్లాసులు నిర్వహిస్తోంది చర్యలు తీసుకోవాల్సిన ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి డిఐఈఓ ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఫిజిక్స్ వాళ్ళ పై చర్యలు తీసుకోవాలంటే ఇంటర్ విద్యాశాఖ కార్యదర్శి మాత్రమే చర్యలు తీసుకుంటుందని చేతులెత్తేస్తున్నాడు అనుమతులు లేకుండా ఇంటర్మీడియట్ కాలేజ్ నడిపిస్తే రేపు హాల్ టికెట్ల సమయంలో విద్యార్థుల భవిష్యత్ గందరగోళ పరిస్థితి ఏర్పడుతుందని విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి చర్యలు తీసుకోవాల్సిన డి ఐ ఈ ఓ ఫిజిక్స్ వాలా విద్యాపీఠకు సహకరిస్తున్నారని చర్య తీసుకోవాల్సిన అధికారుల యజమాన్యానికి వత్తాసు పలుకుతున్నారని ఎలాంటి చర్యలు లేకుంటే రేపు విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుందని

(మిగతా 2వ పేజీలో..)



- వత్తాసు పలుకుతున్న డిఐఈఓ..!
- ఫిజిక్స్ వాలా అకాడమి విద్యాపీట్ కు అనుమతులు లేవు చర్యలు తీసుకోలేను, అంటున్నాడిఐఈఓ..
- విద్యార్థుల జీవితాలను గాలికి వదిలేస్తున్న ఇంటర్ బోర్డు అధికారులు
- రాష్ట్రస్థాయి అదికారులు రంగం లోకి దిగాల్సిందేనా...?
- ఫిజిక్స్ వాలా విద్యాపీట్ పై చర్యలు తీసుకోవాలంటే ఇంటర్మీడియట్ బోర్డ్ కార్యదర్శి తీసుకోవాలట
- మామూళ్ల మత్తులో అధికారులు అంటున్నా విద్యార్థి సంఘాలు
- ఫిజిక్స్ వాలా అకాడమీ విద్యాపీట్ జూనియర్ కాలేజ్ కి అనుమతులు ఎక్కడా...?
- డిఐఈఓ కి ఫిజిక్స్ వాలా అకాడమీ విద్యాపీట్ పేరుతో జూనియర్ కళాశాల కనిపించటం లేదా...?
- అధికారులందరినీ మేనేజ్ చేశామని చెప్పుకుంటున్న ఫిజిక్స్ వాలా విద్యపీట్ యాజమాన్యం...

## ఉగ్రవాద శిబిరాలను నామరూపాలు లేకుండా చేశాం: మోదీ

**మన దునియా,న్యూఢిల్లీ:జులై 09**

ఉగ్రవాద శిబిరాలను నామరూపాలు లేకుండా చేశాం: మోదీ ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన ఆర్థిక వ్యవస్థగా భారత్ దూసుకుపోతోందని ప్రధాని నరేంద్ర మోదీ మెల్‌బోర్న్‌లో జరిగిన 'మెల్‌బోర్న్ మీట్స్ మోదీ' కార్యక్రమంలో తెలిపారు. త్వరలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రయాన్ ద్వారా

(మిగతా 2వ పేజీలో..)



## కాళేశ్వరం పేరుతో అధికారం రుచి చూడాలనే ఆరాటం..

**కేటీఆర్, హరీశ్ రావుకు మంత్రి పొంగులేటి కౌంటర్**

**మన దునియా,హైదరాబాద్:జులై 09**



తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టు అంశం చుట్టూ జరుగుతున్న విమర్శలు ప్రతి విమర్శలు హాట్ టాపిక్ గా మారుతున్నాయి.రైతుల గోడును పట్టించుకోకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కన్నేపల్లి పంప్ హౌస్ నుంచి గోదావరి

(మిగతా 2వ పేజీలో..)

## బీఆర్ఎస్ పార్టీ ఖాతాలోని రూ. 1,400 కోట్లపై విచారణ జరిపించాలి: కవిత

**బీఆర్ఎస్ ఖాతాలో ఉన్న నిధులు స్వచ్ఛమైనవి కావన్న కవిత**

**ఆ డబ్బులు క్విడ్ ప్రోకో ద్వారా వచ్చాయని ఆరోపణ**

**ప్రాణం ఉన్నంత వరకు బీఆర్ఎస్ పార్టీలో చేరనని వ్యాఖ్య**

బీఆర్ఎస్ పార్టీపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ బ్యాంకు ఖాతాలో

(మిగతా 2వ పేజీలో..)



## హైదరాబాద్‌లో ఒలింపిక్స్ నిర్వహణ నా కల: సీఎం రేవంత్ రెడ్డి

**యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, వెబ్‌సైట్ ప్రారంభం**

**కొత్త క్రీడా పాలసీతో క్రీడారంగానికి ప్రోత్సాహం**

**గత రెండు దశాబ్దాలుగా రాష్ట్రంలో క్రీడలు వెనుకబడ్డాయని వ్యాఖ్య**

**నవంబర్‌లో ఖేలో ఇండియా గేమ్స్‌కు ఆతిథ్యం ఇవ్వనున్న తెలంగాణ**

హైదరాబాద్ వేదికగా ఒలింపిక్స్ క్రీడలను నిర్వహించడమే తన వ్యక్తిగత కల అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. క్రీడా రంగంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి, క్రీడాకారులను అన్ని విధాలా ప్రోత్సహించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో 'యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్

(మిగతా 2వ పేజీలో..)



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# కాళేశ్వరం పేరుతో అధికారం రుచి చూడాలనే ఆరాటం..

(మొదటి పేజీ తరువాయి)

జలాలను ఎత్తిపోయడం లేదని ప్రభుత్వానికి చేతకాకపోతే వారం రోజుల పాటు ప్రాజెక్టును కేసీఆర్‌కు అప్పగించండి, రైతులకు నీరందిస్తామని కేటీఆర్, తనకు ఓ మూడు నెలలు నీటిపారుదల శాఖను అప్పగిస్తే కాళేశ్వరం అంటే ఏమిటో చూయిస్తానంటూ హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. తాజాగా ఎక్స్ వేదికగా స్పందించిన మంత్రి.. దొంగ "తాళం చెవులు కూడా నాకే ఇవ్వండి" అన్నట్టుగా హరీశ్ రావు, కేటీఆర్‌ల కోరిక ఉందన్నారు.

**అధికార రుచి చూడాలనే ఆరాటం:**

బీఆర్ఎస్ పార్టీపై పట్టుకోసం బావబామ్మర్దుల ఆధిపత్య పోరు ఫామ్‌హౌస్ నుంచి కాళేశ్వరం వరకు చేరిందని బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చే అవకాశాలు లేవన్న విషయం అగ్గిపెట్టె రావు, డ్రామారావులకు అర్థమైనట్టుందిన్నారు. అందుకే ఒకరు 'వారం రోజులు', మరొకరు 'మూడు నెలలు' అంటూ... కనీసం కాళేశ్వరం పేరుతోనైనా కొద్దిరోజులు అధికార రుచి చూడాలనే ఆరాటం కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. హరీష్ రావు గారూ... అధికారంలో ఉన్నప్పుడు ఏమైనా పెండింగ్ కమీషన్లు ఉన్నాయా? వాటి వసూలు కోసమేనా మూడు నెలలు ఇరిగేషన్ మంత్రి బాధ్యత ఇవ్వండి అంటున్నారు.. ఇంత పదవి వ్యామోహమా? అని ప్రశ్నించారు.

## ఉగ్రవాద శిబిరాలను నామరూపాలు లేకుండా చేశాం: మోదీ

(మొదటి పేజీ తరువాయి)

చంద్రుడి దక్షిణ ధ్రువంపై విజయవంతంగా అడుగుపెట్టామని, గగన్‌యాన్, సొంత స్పేస్ స్టేషన్ ఏర్పాటుకు భారత్ సిద్ధమవుతోందని పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా ఉగ్రవాద శిబిరాలను నిర్మూలించి, ప్రపంచానికి తమ సత్తా చాటామని ఆయన అన్నారు.

# ఫిజిక్స్ వాలాకు తొత్తుగా మారిన డిఐఈఓ..!

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.అంతా తెలిసినా.. అధికారులు చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇంటర్మీడియట్ విద్యాశాఖ కార్యదర్శి మాత్రమే ఫిజిక్స్ వాళ్ళ అకాడమీ విద్యాపీట్ జూనియర్ కాలేజ్ పై చర్యలు తీసుకుంటుందని హనుమకొండ డిఐఈఓ నే చెప్పడంతో డి ఐ ఈ ఓ ఫిజిక్స్ వాళ్లకు తప్పుగా మారాడని కాదని సత్యం ఇప్పటికైనా రాష్ట్రస్థాయి అధికారులు రంగంలోకి దిగి ఫిజిక్స్ వాలా విద్యపిట్ జూనియర్ కాలేజ్ పై చర్యలు తీసుకుంటారా లేదా వేచి చూడాల్సిందే...?

# హైదరాబాద్‌లో ఒలింపిక్స్ నిర్వహణ నా కల: సీఎం రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

యూనివర్సిటీ'తో పాటు గచ్చిబౌలి స్పోర్ట్స్ డిస్ట్రిక్ట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉషతో కలిసి యూనివర్సిటీ లోగో, వెబ్‌సైట్‌ను ఆయన ఆవిష్కరించారు. హైదరాబాద్‌ను తిరిగి ఒక ప్రధాన క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దే ప్రస్థానంలో ఇదొక కీలక ముందడుగు అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. 1990 నుంచి 2004 మధ్య కాలంలో హైదరాబాద్ అనేక జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు వేదికగా నిలిచిందని, అయితే గత రెండు దశాబ్దాలుగా రాష్ట్రంలో అటువంటి మెగా ఈవెంట్లు జరగకపోవడంపై ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. 'తెలంగాణవ్యాప్తంగా క్రీడలను ప్రోత్సహించే లక్ష్యంతో నూతన క్రీడా విధానాన్ని రూపొందించామని తెలిపారు. ఇందులో భాగంగానే వచ్చే నవంబర్‌లో 'ఖేలో ఇండియా' గేమ్స్‌కు హైదరాబాద్ ఆతిథ్యం ఇవ్వనున్నట్లు ఆయన ప్రకటించారు.అపారమైన జనాభా కలిగిన భారతదేశం ఒలింపిక్ పతకాల సాధనలో వెనుకబడి ఉండటంపై రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాల విధానపరమైన లోపాలే ఇందుకు ప్రధాన కారణమని ఆయన విమర్శించారు. చిన్న వయసులోనే ప్రతిభావంతులను గుర్తించి, వారికి అంతర్జాతీయ స్థాయి శిక్షణ అందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. చదువుతో పాటు క్రీడలు కూడా ఉపాధికి, ఉజ్వల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తాయని ఆయన వ్యాఖ్యానించారు. 2036 ఒలింపిక్స్‌కు హైదరాబాద్ తరఫున బిడ్ దాఖలు చేయాలని లేదా భారత్‌కు ఆ అవకాశం దక్కితే కనీసం కొన్ని క్రీడా విభాగాలనైనా ఇక్కడ నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారు. ఈ లక్ష్య సాధనలో భాగంగానే గచ్చిబౌలి స్టేడియాల ఆధునికీకరణ, నూతన స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు వంటి నిర్మాణాత్మక చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.


# కృష్ణవేణి జూనియర్ కాలేజ్ బరితెగింపు...?

**అనుమతులు ఉన్నాయా...? అధికారుల తనిఖీలు ఎక్కడ...?**

**బోర్డు లేకుండా కాలేజీ నిర్వహణపై ప్రశ్నలు..!**

**ఇరుకు గదుల్లోనే బోధన జరుగుతోందనే ఆరోపణలు..!**

**కనీస మౌలిక వసతులు కూడా లేకుండానే అడ్మిషన్లు తీసుకుంటున్నారా..?**




**మన దునియా,హనుమకొండ జిల్లా:జులై 09**

హనుమకొండ జిల్లాలో నిర్వహిస్తున్నట్లు చెప్పబడుతున్న కృష్ణవేణి జూనియర్ కాలేజ్ వ్యవహారం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. కాలేజీ పేరుతో విద్యా కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ, గుర్తింపు బోర్డు లేకపోవడం, కనీస మౌలిక వసతులు లేకుండానే కార్యకలాపాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.విద్యార్థులకు విశాలమైన తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, భద్రత వంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయా లేదా అనే అంశంపై తల్లిదండ్రులు సందేహాలు వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఇరుకు గదుల్లోనే తరగతులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి.అంతేకాకుండా, కొంతమంది నిర్వాహకులు అధికారుల చర్యలపై తమకు ఎలాంటి భయం లేదనే విధంగా మాట్లాడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత కాలేజీ యాజమాన్యం స్పందన తెలియాల్సి ఉంది.విద్యాశాఖ అధికారులు ఈ విద్యాసంస్థను ఇప్పటివరకు తనిఖీ చేశారా? అవసరమైన అనుమతులు, గుర్తింపులు, భవన భద్రత, తరగతి గదులు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై సమగ్ర పరిశీలన జరిగిందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ ఆరోపణల్లో వాస్తవం ఉంటే సంబంధిత శాఖలు తక్షణమే విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. మరోవైపు, ఆరోపణలు నిరాధారమైతే వాటిపై కూడా సంబంధిత అధికారులు, కాలేజీ యాజమాన్యం ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# బీఆర్ఎస్ పార్టీ ఖాతాలోని రూ. 1,400 కోట్లపై విచారణ జరిపించాలి: కవిత

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న రూ. 1,400 కోట్ల నిధులు స్వచ్ఛమైనవి కావని అన్నారు. అవన్నీ క్విడ్ ప్రోకో ద్వారా వచ్చినవేనని ఆరోపించారు. ఆ నిధులపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించి, ఆ డబ్బును తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలకు పంచాలి అని డిమాండ్ చేశారు. తన కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు మళ్లీ బీఆర్ఎస్ పార్టీలో చేరే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు.సింగరేణి సంస్థ పరిరక్షణ, కార్మికుల హక్కుల సాధనే ధ్యేయంగా చేపట్టిన 'సింగరేణి బాయి బాట' కార్యక్రమంలో భాగంగా తాను క్షేత్రస్థాయిలో కార్మికులతో మమేకమవుతున్నట్లు కవిత తెలిపారు. ప్రభుత్వ అనాలోచిత విధానాలు, చెల్లించాల్సిన బకాయిల కారణంగా సింగరేణి సంస్థపై పెను భారం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం సంస్థ ఎంతటి ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందంటే... కనీసం కార్మికులకు అవసరమైన పనిముట్లు (మైనింగ్ పరికరాలు) కూడా కొనలేని దుస్థితి నెలకొందని మండిపడ్డారు. "ఇక్కడ అధికారులకు ఓ రూల్... రాత్రింబవళ్లు కష్టపడే కార్మికులకు మరో రూల్‌లా యాజమాన్యం వ్యవహరిస్తున్నారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్రంలోని బీజేపీ వైఖరి వల్ల తెలంగాణ హక్కుగా ఉన్న బొగ్గు బ్లాక్‌లు ప్రైవేట్‌పరం అవుతున్నాయని కవిత విమర్శించారు. తెలంగాణ రాకముందు సింగరేణిలో 62 వేల మంది రెగ్యులర్ కార్మికులు ఉండగా, నేడు ఆ సంఖ్య 38 వేలకు పడిపోయిందని గుర్తుచేశారు. కాంట్రాక్ట్, పర్మినెంట్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. "కార్మికుల వారసత్వ (డిపెండెంట్) ఉద్యోగాల కోసం నెలలో కనీసం రెండు సార్లు మెడికల్ బోర్డ్ నిర్వహించాలి. ఒకవేళ ప్రభుత్వం, యాజమాన్యం డిపెండెంట్ ఉద్యోగాలపై స్పష్టత ఇవ్వకపోతే.. ఈనెల 20 నుంచి రామగుండం వేదికగా నిరవధిక దీక్ష చేపడతాం" అని స్పష్టం చేశారు.

# ఈ ఉచిత పథకాలు ఎవరడిగారు?: తెలంగాణ సర్కార్‌పై హైకోర్టు ఆగ్రహం

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చట్టబద్ధతపై హైకోర్టు తీవ్ర సందేహాలను వ్యక్తం చేసింది. శాసనసభ ఆమోదం లేకుండా కేవలం ప్రభుత్వ ఉత్తర్వుల (జీవోల) ద్వారా ఈ పథకాలను ఏ విధంగా అమలు చేస్తారని ప్రశ్నించింది. దీనిపై పూర్తి వివరాలతో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.ఈ పథకాలను సవాల్ చేస్తూ న్యాయవాది విజయ్ గోపాల్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ బుధవారం విచారించారు. చట్టసభ ఆమోదం లేకుండా ప్రజాధనాన్ని పంపిణీ చేయడం రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 245, 246లకు విరుద్ధమని పిటిషనర్ వాదించారు. ఈ పథకాలకు సంబంధించి జారీ చేసిన 8 జీవోలను రద్దు చేయాలని కోరారు.విచారణ సందర్భంగా న్యాయమూర్తి ప్రభుత్వ ఆర్థిక ప్రాధాన్యతలపై కీలక వ్యాఖ్యలు చేశారు. "ఉద్యోగులకు జీతాలు ఆలస్యమవుతున్నాయి, కాంట్రాక్టర్ల బిల్లులు, భూసేకరణ పరిహారం వంటివి పెండింగ్‌లో ఉన్నాయి, నిధుల కోసం ప్రభుత్వ భూములను విక్రయిస్తున్నారు. మరోవైపు రాష్ట్రం అప్పుల్లో ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ఉచిత పథకాలను ఎవరు అడిగారు?" అని కోర్టు ఘాటుగా ప్రశ్నించింది. ప్రభుత్వం వద్ద అదనపు నిధులు ఉంటే ఉచితాలు ఇవ్వవచ్చని, కానీ చెల్లింపుల విషయంలో ప్రభుత్వానికి సరైన ప్రాధాన్యత ఉండాలని హితవు పలికింది. 2014లో ప్రారంభమైన ఈ పథకాల కింద ఇప్పటివరకు రూ. 13,484 కోట్లు ఖర్చు చేశారని, కాగ్ నివేదికల ప్రకారం సుమారు రూ. 90 కోట్లు అనర్హులకు అందాయని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ తరఫున వాదనలు వినిపించిన అదనపు అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్ ఖాన్, నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచేందుకే ఈ పథకాలు అమలు చేస్తున్నామని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి స్థిరంగా ఉందని తెలిపారు. ఇరుపక్షాల వాదనల అనంతరం, నాలుగు వారాల్లోగా వివరణ ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ, తదుపరి విచారణను ఆగస్టు 5కి వాయిదా వేసింది. అయితే, ఈ పథకాలపై తక్షణ స్టే ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది.

# మతం మార్చుకోవాలని అమ్మానాన్నను ఒత్తిడి చేశారు

**పోలీసుల విచారణలో కుమారులు?**

**రైలుకింద పడి మృతిచెందిన దంపతుల కేసులో.. వెలుగులోకి వస్తున్న విస్తుపోయే విషయాలు**


**మన దునియా,ఘట్‌కేసర్:జులై 09**

ఐదు రోజుల క్రితం ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న రవికుమార్, శిరీష దంపతుల కేసులో కొత్త ట్విస్ట్ వెలుగులోకి వచ్చినట్లు తెలిసింది. వారు ఆత్మహత్య చేసుకోవడానికి పక్కింటి దంపతులే కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించినట్లు సమాచారం. మతం మార్చుకోవాలని వారు చేసిన ఒత్తిడి, అది కుదరకపోవడంతో పెట్టుబడి పేరుతో రూ20లక్షలు తీసుకొని రిటర్న్ ఇవ్వకపోవడం వంటి కారణాలతోనే రవికుమార్ దంపతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చిందని పోలీసుల విచారణలో తేలినట్లు సమాచారం. ఈ మేరకు రవికుమార్ కొడుకులు సుశాంత్, విద్వాన్స్‌లతో పాటు శిరీష తల్లిదండ్రులను పోలీసులు విచారించే సమయంలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిసింది.

**మత మార్పిడి విషయమై ఇంట్లో గొడవలు**

బియ్యం వ్యాపారం చేసుకుంటూ, సొంత ఇల్లు కొనుక్కొని ఇద్దరు కుమారులతో సంతోషంగా ఉంటున్న కుటుంబంలో పక్కింటి దంపతులు మతం మార్పిడి పేరుతో చిచ్చు పెట్టారు. పక్కింట్లో ఉంటున్న వెంకట్, ప్రమీల కుటుంబంతో రవికుమార్, శిరీషకు మంచి పరిచయం ఉంది. దీన్ని ఆసరాగా చేసుకుని వెంకట్ ప్రమీలలు.. రవికుమార్ ఇంటికి వచ్చిన ప్రతీసారి మతం మార్చుకొని ప్రతీ ఆదివారం చర్చికి రావాలని ఒత్తిడి చేసేవారు. మృధు స్వభావి అయిన రవికుమార్.. అప్పుడప్పుడు తన భార్య శిరీషతో కలిసి వెంకట్ మాట కాదనలేక ప్రార్థనకు వెళ్లేవారు. అయినా తమ మతంలోకి రావాలని వెంకట్, ప్రమీల దంపతులు తీవ్ర స్థాయిలో ఒత్తిడి చేశారు. మారడం తనకు ఇష్టం లేదని శిరీష తెగేసి చెప్పింది. రవికుమార్ మతం మారుదాం అంటూ భార్యకు నచ్చజెప్పేవాడు. ఈ క్రమంలో వారి మధ్య అప్పుడప్పుడు వాగ్వాదం జరిగేది.

**రూ. 20లక్షలు పెట్టుబడి పెట్టించి..**



మతం మారడం ఇష్టం లేదని గుర్తించిన వెంకట్, ప్రమీల దంపతులు.. మరో పథకం వేశారు. రెడీమిక్స్ వ్యాపారంలో పెట్టుబడి పెడితే మంచి లాభాలు వస్తాయని వారిని నమ్మించారు. ఎలాగూ మతం మారలేదు కదా.. కనీసం పెట్టుబడి పెడదామని రవికుమార్ దంపతులు నిర్ణయించుకున్నారు. రెడీమిక్స్ వాహనం కొనుగోలు చేసేంత వరకు వెంకట్, ప్రమీల దంపతులు వారిని వదిలిపెట్టలేదు. వాహనం కొంటే ప్రతి నెలా రూ.20వేలు ఆదాయం ఇంటికి వస్తుందని నమ్మబలికారు. దాంతో రవికుమార్ తన భార్య నగలను తాకట్టుపెట్టి రూ.20 లక్షలతో వాహనం కొని వెంకట్ ప్రమీలకు అప్పగించారు. రూ.20 వేల చొప్పున రెండు మూడు నెలలు మాత్రమే ఇచ్చి ఆ తర్వాత ఇవ్వడం మానేశారు. దీంతో బ్యాంకులో ఉన్న బంగారానికి వడ్డీ కట్టలేకపోతున్నామని రవికుమార్, శిరీష మదనపడేవారు.

**అంతలోనే ఆత్మహత్య..**

పక్కింటి దంపతులతో గొడవ పెట్టుకోలేక, వారి పైశాచికత్వాన్ని భరించలేక రవికుమార్ దంపతులు సొంతిల్లు ఖాళీ చేసి వేరే చోటుకు మారాలని నిర్ణయించుకున్నారు. సామానులన్నీ మూటలు కట్టి పెట్టారు. ఆ తర్వాత ఏమైందో ఏమో గానీ ఆ రోజు సాయంత్రం (జూలై-2న) ఘట్కేసర్ రైల్వే స్టేషన్ సమీపంలోకి వెళ్లారు. ఆత్మహత్యకు ముందు పక్కింటి వెంకట్‌తో సుమారు అరగంట సేపు ఫోన్‌లో మాట్లాడినట్లు పోలీసుల విచారణతో తేలింది. ఆ తర్వాత రవికుమార్, శిరీష దంపతులు ఒకరినొకరు హత్తుకొని రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. వారు చనిపోయిన విషయం తెలిసిన వెంటనే పక్కింట్లో ఉండే వెంకట్, ప్రమీల దంపతులు ఇంటకి తాళం వేసి పరారయ్యారని పోలీసులు తెలిపారు.

# విద్యార్థి ఉద్యమకారులకు హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్ అమలు చేయాలి

- **గుర్తింపు కమిటీ సభ్యుడు, ఎమ్మెల్సీ కోదండరాంకు మేకల అక్షయ్ కుమార్ వినతి**

**ఖానాపూర్ ఆర్సి మన దునియా; జూలై 9:**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ వ్యక్తిగత భవిష్యత్తు, ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా ఉద్యమంలో పాల్గొని అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న విద్యార్థి ఉద్యమకారులకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచి సంక్షేమ పథకాలను అమలు చేయాలని తెలంగాణ పాలిటెక్నిక్ విద్యార్థుల జేఏసీ రాష్ట్ర ఛైర్మన్ మేకల అక్షయ్ కుమార్ కోరారు.హైదరాబాద్‌లోని అమరవీరుల స్మారక అమర జ్యోతి ప్రాంగణంలో ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాలిటెక్నిక్ విద్యార్థుల జేఏసీ నాయకులు పాల్గొని గుర్తింపు కమిటీ సభ్యుడు, ఎమ్మెల్సీ కోదండరాంకు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మేకల అక్షయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన విద్యార్థి ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఇందుకోసం విద్యా సంస్థల వారీగా ప్రత్యేక సబ్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రభుత్వం గుర్తించిన విద్యార్థి ఉద్యమకారులకు ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్లుగా 250 చదరపు గజాల ఇంటి స్థలం కేటాయించి ఇళ్ల నిర్మాణం చేపట్టాలని, జీవనోపాధి కోసం ఒక ఎకరం వ్యవసాయ భూమి లేదా వంద శాతం సబ్సిడీతో రూ.10 లక్షల ఉపాధి రుణం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఉద్యోగాలు, ఉపాధి, పదోన్నతుల్లో కనీసం 10 శాతం ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని, అధికారిక ప్రశంసాపత్రాలతో సన్మానించాలని, ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేసి ఉచిత బస్సు ప్రయాణం, ఉద్యమకారుల పిల్లలకు ఉచిత ఉన్నత విద్య, కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు.విద్యార్థి ఉద్యమకారుల పేర్లను చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా అధికారికంగా నమోదు చేయాలని, ప్రభుత్వ నామినేటెడ్, కో-ఆప్షన్ పదవులు, బోర్డుల్లో విద్యార్థి ఉద్యమకారులకు ప్రత్యేక కోటా కల్పించాలని సూచించారు.విద్యార్థి ఉద్యమకారుల కుటుంబ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కనీసం రూ.10 లక్షల కవరేజీతో హెల్త్ ఇన్సూరెన్స్, లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియంను ప్రభుత్వం భరించాలని, ప్రతి నెల రూ.5,000 గౌరవ భృతి (ఉద్యమకారుల పెన్షన్) మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సూచనలన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన అమలు చేసి విద్యార్థి ఉద్యమకారుల త్యాగాలకు తగిన గుర్తింపు, న్యాయం చేయాలని గుర్తింపు కమిటీ సభ్యుడు, ఎమ్మెల్సీ కోదండరాంను మేకల అక్షయ్ కుమార్ కోరారు.



# త్వరలో మహిళా సంఘాలకు ఫెర్టిలైజర్ లైసెన్సులు!

- **మహిళా సంఘాల ద్వారా ఎరువుల పంపిణీకి రంగం సిద్ధం?**

**మన దునియా,హైదరాబాద్:జులై 09**



తెలంగాణ రాష్ట్రంలో ఎరువులను ఊరూరా సులభంగా రైతులకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతుంది, ఈ మేరకు మహిళా స్వయం సహాయక సంఘాలకు పంపిణీ బాధ్యతలను అప్పగిం చాలని ప్రభుత్వం యోచిస్తుంది,మహిళా సంఘాలకు త్వరలో ఫెర్టిలైజర్ లైసెన్సులు అందించ నుంది,ఈ కార్యక్రమం అమలు కోసం ప్రణాళి కలు రచిస్తోంది,ఈ మేరకు గ్రామీణ ప్రాంతాల్లో చురుగ్గా పనిచేసే మహిళా సంఘాలను గుర్తించనుంది. వీరికి ఫెర్టిలైజర్ లైసెన్సులు అందించనుంది. రాష్ట్రంలో దాదాపు 4.67 లక్షల మహిళా సంఘాలు ఉన్నాయి. వీరిలో కొంతమందిని ఎంపిక చేసి లైసెన్స్ అందించాలని అనుకుంటుంది ప్రభుత్వం..అలాగే వీరికి యూరియా యాప్ వినియోగంపై ట్రైనింగ్ కూడా ఇవ్వనున్నారు. మహిళా సంఘాల కోసం 8,126 సొంత భవనాలను నిర్మించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవు తోంది. ఈ కేంద్రాల్లోనే ఎరువులు నిల్వ చేసుకునేలా ఏర్పాట్లు చేయనున్నారు.దీని వల్ల రైతులు తమ గ్రామంలోనే ఎరువులు కొనుగోలు చేయ వచ్చు. ఇందుకోసం పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు.

# శంషాబాద్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం: ముగ్గురు మహిళల మృతి

**మన దునియా,హైదరాబాద్:జులై 09**



హైదరాబాద్ లోని శంషాబాద్ ప్రాంతంలో ఈరోజు తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బొలెరో వాహనం అదుపుతప్పి బస్టాండ్‌లో వేచిఉన్న మహిళలపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ముగ్గురు మహిళలు అక్కడికక్కడే మరణించగా.. మరికొందరికి గాయాలయ్యాయి. గురువారం తెల్లవారు జామున సతమరాయి సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. రోడ్డుపై వేగంగా వెళ్తున్న బొలెరో వాహనం ముందు వెళ్తున్న వాహనాన్ని తప్పించే ప్రయత్నంలో అదుపుతప్పి బస్టాప్ లో వేచిఉన్న ప్రయాణి కులపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ముగ్గురు మహిళలు అక్కడికక్కడే మర ణించారు. మరికొందరి కి గాయా లైనట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు స్థానికులు సహాయక చర్యలు చేపట్టారు. గాయపడ్డ వారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు . అప్పటికే ముగ్గురు మహిళలు ప్రాణాలు కోల్పోగా.. గాయపడిన వారిని స్థానిక ఆస్ప త్రికి తరలించారు. శంషాబాద్ ఏరియాలో కొద్దిసేపు ట్రాఫిక్ స్తంభించింది. దీంతో పోలీసులు బొలెరో వాహనాన్ని పక్కకు తప్పించి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించా రు. ప్రమాదానికి ఆసలు కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# రేపు తెలంగాణలోని విద్య సంస్థలు బంద్?

**మన దునియా,హైదరాబాద్:జులై 09**

తెలంగాణలో విద్యార్థు లకు వరుసగా మూడు రోజులు సెలవు దొరికే అవకాశం కనిపిస్తుంది, విద్యారంగానికి సంబం ధించిన పలు సమ స్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరిం చాలని కోరుతూ వామపక్షాలవిద్యార్థి సంఘాలు జులై 10న రాష్ట్ర వ్యాప్తంగా విద్య సంస్థల బంద్ కు పిలుపునిచ్చాయి.ఈ బంద్ కారణంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళా శాలలు మూతపడే అవకాశం ఉంది. హైదరాబాద్‌తో పాటు ప్రధాన పట్టణాల్లో ప్రభావం ఎక్కువగా ఉండవచ్చు. ఈ బంద్‌తో పాటు జులై 11న రెండో శనివారం, జులై 12న ఆదివారం కూడా సెలవులు ఉండటంతో విద్యార్థులకు వరుస గా మూడు రోజుల పాటు విరామం లభించే అవకాశం కనిపిస్తోంది. విద్యార్థు ల సమస్యలను తక్ష ణమే పరిష్కరించాల ని సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# మహారాష్ట్రలో మరోసారి భూప్రంకనలు!

**మన దునియా,హైదరాబాద్:జులై 09**



మహారాష్ట్రలోని మరాఠ్వాడా ప్రాంతంలోఈ తెల్లవారుజామున వరస భూప్రంకనలు సంభవించాయి. స్థానికులను తీవ్ర భయాందోళనలకు గురిచేశాయి. రాష్ట్రంలోని నాందేడ్, హింగోలి, పర్భణి జిల్లాల పరిధిలోని పలు ప్రాంతాల్లో భూమి కంపించింది. ఈ హఠాత్ పరిణా మంతో స్థానికులు వీధుల్లోకి పరుగులు పెట్టారు. ఏదో అనర్థం ముంచుకొస్తోందనే భయంతో వణికిపోయారు.మొదటి భూకంపం అర్ధరాత్రి దాటిన తర్వాత 1:37 నిమిషాలకు సంభవించింది. రిక్టర్ స్కేల్ పై దీని తీవ్రత 3.6గా రికార్డయింది. రెండు గంటల తర్వాత అంటే వేకువ జామున 3:23 నిమిషాల సమ యంలో మరోసారి భూమి ప్రకోపించింది. దీని తీవ్రత 4.1 గా నమోదైంది. హింగోళి సమీపంలో 19.589 అక్షాంశం, 77.156 రేఖాంశం వద్ద గల ప్రాంతాన్ని భూకంప కేంద్రంగా గుర్తించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ వెల్లడించింది.ఈ భూప్రకంపనల తీవ్రత తక్కువే అయినప్పటికీ, గాఢనిద్రలో ఉన్న ప్రజలు ఉలిక్కి పడ్డా రు. ఇళ్లలోని పాత్రలు నేలపై పడటం, గోడ గడియారాలు, కిటికీ తలుపులు ఊగడం వంటి పరిణామాలు గమనించిన ప్రజలు తీవ్ర భయంతో వీధుల్లోకి పరుగులు తీశారు. ప్రాణరక్షణ కోసం మహిళలు, చిన్న పిల్లలతో సహా అందరూ రోడ్ల మీదే గడిపారు. అదృష్టవశాత్తూ ఈ ప్రకంపనల వల్ల ఇప్పటివరకు ఎక్కడా ఎలాంటి ప్రాణనష్టం కానీ, ఎవరైనా గాయ పడటం కానీ జరగలే దని అధికారులు ధృవీకరించారు.

# ఏరియా ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స విజయవంతం

- తొలిసారిగా టోటల్ హిప్ రీప్లేస్‌మెంట్

**మన దునియా, , జూలై 9, మంచిర్యాల జిల్లా**

మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో డివై సీ ఎం ఓ డా. మధుకుమార్ ఆధ్వర్యంలో మరో అరుదైన ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు. ఇటీవల ఇదే ఆసుపత్రిలో టోటల్ నీ రీప్లేస్‌మెంట్ (టికేఆర్) శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందం, నేడు ఆసుపత్రి చరిత్రలో తొలిసారిగా టోటల్ హిప్ రీప్లేస్‌మెంట్ (టి ఎచ్ ఆర్) శస్త్రచికిత్సను కూడా విజయవంతంగా పూర్తి చేసి మరో మైలురాయిని సాధించింది.ఈ క్లిష్టమైన శస్త్రచికిత్సను ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ సుహాసిని, డాక్టర్ నరేష్, అనస్తీష్య డాక్టర్ మైత్రియా నిపుణుల బృందంతో కలిసి విజయవంతంగా నిర్వహించారు.ఈ శస్త్రచికిత్స పొందిన రోగి ఐలయ్య, ఎఫ్/ఓ శ్రీనివాస్. ఆర్ కే ఎన్ టి మైన్ శస్త్రచికిత్స అనంతరం రోగి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండి, వైద్యుల పర్యవేక్షణలో కోలుకుంటున్నారు.ఇప్పటికే టోటల్ నీ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించిన రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి, ఇప్పుడు తొలిసారిగా టోటల్ హిప్ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్సను కూడా విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా ఈ ప్రాంత ప్రజలకు అత్యాధునిక ఆర్థోపెడిక్ వైద్య సేవలను అందించే కేంద్రంగా మరోసారి తన సామర్థ్యాన్ని చాటుకుంది.ఈ సందర్భంగా డివై సీఎంఓ డా. మధు కుమార్ మాట్లాడుతూ, రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో ఆధునిక వైద్య సేవలను మరింత విస్తరించి, ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. మందమర్రి జిఎం రాధాకృష్ణ, సీఎంవో కిరణ్ రాజ్ సార్ సహకారం ఆసుపత్రి అభివృద్ధిలో ఉందన్నారు.ఈ విజయవంతమైన శస్త్రచికిత్సలో పాల్గొన్న వైద్యులు , డాక్టర్ సుహాసిని డాక్టర్ నరేష్,అనస్తిటిస్ట్ మైత్రి ఆపరేషన్ థియేటర్ ఇంచార్జ్ జ్యోతి సిస్టర్, థియేటర్ సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# సమాచార హక్కు చట్టం పటిష్ఠ అమలుకు అధికారులతో చర్చలు --
# జిల్లా అధికారులకు సమాచార హక్కు వికాస సమితి ఘన సన్మానం





**మన దునియా మంచిర్యాల; జులై 09:**

సమాచార హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కలెక్టరేట్‌లో పలువురు జిల్లా ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లాలో సమాచార హక్కు చట్టం (ఆర్ టి ఐ ఆక్ట్) అమలును మరింత బలోపేతం చేయడం, ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు బోర్డులు ఏర్పాటు చేయడం, చట్టంలోని సెక్షన్ 4(1)(బి) నిబంధనలను సమర్థవంతంగా అమలు చేయడంపై అధికారులతో చర్చించారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నూతనంగా పరిపాలనాధికారి (ఏవో) మరియు సహాయ ప్రజా సమాచార అధికారి (ఏపీఐఓ)గా బాధ్యతలు స్వీకరించిన దేశ్‌పాండే శ్రీనివాసరావును సమితి ప్రతినిధులు కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఓ), కలెక్టరేట్ ప్రజా సమాచార అధికారి (పి ఐ ఓ) మోతీరామ్ను కలిసి కలెక్టరేట్‌లో సమాచార హక్కు చట్టానికి సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేయాలని, సెక్షన్ 4(1)(బి) ప్రకారం ప్రజలకు అవసరమైన సమాచారాన్ని ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అలాగే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డి ఎం హెచ్ ఓ) డా. నరేందర్ రాథోడ్ను సన్మానించి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంతో పాటు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సమాచార హక్కు చట్టం బోర్డులు ఏర్పాటు చేసి, సెక్షన్ 4(1)(బి) నిబంధనలను సమర్థంగా అమలు చేయాలని కోరారు.సమితి ప్రతినిధుల విజ్ఞప్తులపై అధికారులు సానుకూలంగా స్పందిస్తూ, కార్యాలయాల్లో సమాచార హక్కు బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు చట్టంలోని సెక్షన్ 4(1)(బి) అమలుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమితి నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉప్పుల రామకృష్ణ, మంచిర్యాల జిల్లా కార్యవర్గ సభ్యుడు కాసర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కవిత చేసిన ఆరోపణలపై సీబీఐ దర్యాప్తుకు ఆదేశించాలి

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరిన ఎంపీ అర్వింద్ ధర్మపురి**

**మన దునియా,నిజామాబాద్:జులై 09**




స్వయంగా కెసిఆర్ కుటుంబ సభ్యురాలు, ఇంటి మనిషి కవిత బిఆర్ఎస్ పార్టీ, కేటీఆర్, హరీష్ రావుల మీద చేసిన అవినీతి, క్విడ్ ప్రో కో ఆరోపణల మీద సిబిఐ చేత వెంటనే విచారణ జరిపించాలని నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ నిధులు, క్విడ్ ప్రో కో లావాదేవీలు, ప్రదీప్ కన్స్ట్రక్షన్స్‌తో జరిగినట్లు ఆరోపించిన ఒప్పందాలు, ఫీనిక్స్ సంస్థకు రాజకీయ అండ, గత ప్రభుత్వం మరియు ప్రస్తుత ప్రభుత్వం ఆంధ్రా కాంట్రాక్టర్లకు భూముల కేటాయింపులపై కల్వకుంట్ల కవిత చేసిన ఆరోపణలు అత్యంత తీవ్రమైనవని ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు. ఈ ఆరోపణలు ప్రజా ప్రయోజనాలకు సంబంధించినవని, వీటిపై ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా స్వతంత్ర సీబీఐ దర్యాప్తు జరిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి మీద దర్యాప్తును సిబిఐ కి అప్పగించడంలో జరిగిన జాప్యం,ఈ-కార్ రేసులో అవినీతికి పాల్పడ్డట్టు ఆధారాలున్నా విచారణ చేపట్టకుండా కేటీఆర్ ని రక్షించడం ,ఫోన్ టాపింగ్ కుంభకోణం బాధ్యులపై ఇప్పటివరకు చర్యలు తీసుకోపోవడంవల్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధిని ప్రజలు ఇప్పటికే శంకిస్తున్నారని, కాంగ్రెస్– బీఆర్ఎస్ రెండు పార్టీలు కుమ్మక్కయ్యాయని ప్రజలు భావిస్తున్నారని అర్వింద్ పేర్కొన్నారు.ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలంటే ప్రభుత్వం వెంటనే ఈ వ్యవహారాన్ని సీబీఐకి అప్పగించాలని, పూర్తి పారదర్శకతతో నిజానిజాలను వెలుగులోకి తీసుకువచ్చి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీ అర్వింద్ ధర్మపురి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.

# రూ"2 వేల నోట్లపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన!

**మన దునియా న్యూఢిల్లీ:జులై 09**

దేశంలో అత్యధిక విలువ కలిగిన రూ.2,000 నోట్ల చలామణికి సంబంధించి భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఒక అత్యంత కీలకమైన అధికారిక ప్రకటన విడుదల చేసింది. మార్కెట్లో చలామణి లో ఉన్న మొత్తం రూ.2,000 నోట్లలో దాదాపు 98.47 శాతం నోట్లు విజయ వంతంగా బ్యాంకింగ్ వ్యవస్థలోకి వెనక్కి వచ్చినట్లు దేశ కేంద్ర బ్యాంకు స్పష్టం చేసింది. దాదాపు మూడేళ్ల క్రితం కరెన్సీ నిర్వహణ పరిపాలనా వ్యూహం లో భాగంగా ఈ పింక్ కలర్ పెద్ద నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించిన ఆర్బీఐ, తాజాగా ప్రస్తుత ఆర్థిక సంవ త్సర గణాంకాలను దేశ ప్రజల ముందుకు ఉంచింది.క్లీన్ నోట్ పాలసీలో భాగంగా 2023 మే 19వ తేదీన రూ. 2,000 నోట్లను చెలామణి నుంచి ఉపసంహరిస్తున్నట్లు ఆర్బీఐ ప్రకటించిన ఆరంభ సమయంలో మార్కెట్లో మొత్తం రూ.3.56 లక్షల కోట్ల విలువైన రూ.2,000 నోట్లు చలామణిలో ఉన్నాయి. అయితే కాలక్రమేణా బ్యాంకులు మరియు నిర్దేశిత కేంద్రాల ద్వారా ఈ నోట్ల డిపా జిట్లు నిరంతరాయం గా కొనసాగడంతో, తాజా గణాంకాల ప్రకారం ఈ ఏడాది ఏప్రిల్ 30వ తేదీ నాటికి మార్కెట్లో ఇంకా తిరిగి రాకుండా మిగిలి ఉన్న నోట్ల విలువ కేవలం రూ.5,451 కోట్లకు పడిపోయిందని ఆర్బీఐ వెల్లడించింది.రూ "2000నోట్లు మార్కెట్ చలామణి నుండి ఉపసంహరిం చుకున్నప్పటికీ అవి ఇప్పటికీ చట్టబద్ధంగా చెల్లుబాటు అవుతా యని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి స్పష్టమైన హామీ ఇచ్చింది, ఒకవేళ ఎవరి వద్దనైనా ఇంకా రూ 200 నోట్లు మిగిలి ఉంటే వాటిని మార్చుకునేందుకు మరో అవకాశం ఇచ్చింది. తమ బ్యాంకు ఖాతా ల్లో జమ చేసుకునేం దుకు ప్రత్యేక సదుపాయాన్ని కల్పిస్తున్న ట్లు తెలిపింది. వీలై నంత త్వరగా రూ" 200 రూపాయల నోట్లను మార్చుకోవా లని ఆర్బీఐ సూచించింది



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం
జూలై । శుక్రవారం । 10 । 2026


# గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి: ఎమ్మెల్యే డా.భూపతి రెడ్డి





**ఎమ్మెల్యే ను కలిసిన కొరట్ పల్లి గ్రామ పార్టీ శాఖ నూతన కార్యవర్గం**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండలం కొరట్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ నూతన కార్యవర్గం ఇటీవల ఎన్నిక కాగా గురువారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పార్వతి గంగాధర్, రవీందర్ రెడ్డి, నూతన కార్యవర్గం స్థానిక మండల పార్టీ నాయకులు పొలసాని శ్రీనివాస్, జహూర్ స్థానిక సర్పంచ్ ప్రభాకర్ ల నేతృత్వంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను శాలువతో సత్కరించారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. గ్రామస్థాయిల్లో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గుర్రపు ఉషన్న, కోశాధికారి సంతోష్, నవీన్ రెడ్డి, మోహన్, దిలీప్, శంకర్, గంగారాం, ప్రసాద్, ప్రవీణ్ రెడ్డి, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఆధ్యాత్మిక మార్గంలో పయనించాలి




**నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.. భూపతి రెడ్డి**

**కాంగ్రెస్ హయంలోనే ఆలయాల అభివృద్ధి**

**బీజేపీ వాళ్ళు జైశ్రీరామ్ అంటూనే.. రాములోరి సొమ్ములో అక్రమాలు చేస్తున్నారు.**


**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మన దునియా:**

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఆలయాల అభివృద్ధి సాధ్యమవుతోందని, రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల పరిరక్షణ, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.. భూపతి రెడ్డి అన్నారు. డిచ్‌పల్లి మండలం బర్దిపూర్ శివారు మాధవ్‌నగర్ సాయి బాబా ఆలయంలో నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేను వేద పండితులు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. ఆలయ పాలకవర్గ నూతన చైర్మన్ పొలసాని మీనా– శ్రీనివాస్ లతో పాటు నూతన కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు.ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రజలు ఆధ్యాత్మిక చింతనతో ముందుకు సాగితే సమాజంలో శాంతి, సామరస్యం నెలకొంటాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేవాలయాల అభివృద్ధికి కొత్త ఊపు వచ్చిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం సహా అనేక ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు.మతాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. "జై శ్రీరామ్ అని నినాదాలు చేస్తేనే హిందువులు అయిపోరు. శ్రీరాముడి ఆదర్శాలను ఆచరించడమే నిజమైన భక్తి" అని వ్యాఖ్యానించారు. అయోధ్య రామమందిరానికి సంబంధించిన నిధుల వినియోగంలో కూడా భారతీయ జనతా పార్టీ అవకతవకలకు పాల్పడుతోందని ఆరోపిస్తూ, భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసే చర్యలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.దేవాలయాల ఆదాయం, ఆస్తులు భక్తుల విశ్వాసానికి ప్రతీకలని, వాటి నిర్వహణలో ఎలాంటి అవకతవకలు జరిగినా సహించబోమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సాయి బాబా ఆలయ నూతన పాలకవర్గం భక్తులకు మెరుగైన సేవలు అందిస్తూ ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం టెంపుల్ టూరిజం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఆధ్యాత్మిక క్షేత్రాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. డిచ్‌పల్లి ఖిల్లా రామాలయ అభివృద్ధికి రూ.3 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని వెల్లడించారు. అలాగే గుండారం––మల్కాపూర్‌లోని అనంత పద్మనాభ స్వామి ఆలయ అభివృద్ధికి కూడా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ వ్యాప్తంగా మరో ఎనిమిది నూతన ఆలయాల నిర్మాణానికి ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఆధ్యాత్మిక వారసత్వాన్ని పరిరక్షిస్తూ, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ పాలకవర్గ చైర్మన్ పొలసాని మీనా–శ్రీనివాస్, డైరెక్టర్లు, నగర మేయర్ ఉమారాణి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, డీసీసీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి, నుడా చైర్మన్ కేశ వేణు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తరుణ్, శ్రీనివాస్,వినోద్, ఉమ్మాజి నరేష్, మునిపల్లి సాయి రెడ్డి, రాంచందర్ గౌడ్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు జనార్ధన్,గోవర్ధన్ రెడ్డి, సంజయ్, ప్రజాప్రతినిధులు, స్థానిక బర్దిపూర్ సర్పంచ్ భాస్కర్, నాయకులు, భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# విద్యాహక్కు చట్టం పటిష్టంగా అమలయ్యేలా చూడాలి

- **బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్**



**మన దునియా, జులై 09,మంచిర్యాల జిల్లా**

మందమర్రి మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ (ఎం ఈ వో) రాథోడ్ రమేష్ ని కలిసి మందమర్రి మండలంలోని ప్రైవేట్ పాఠశాలల అనుమతులు, వసతుల,ఫీజుల పట్టిక వివరాలు, విద్య హక్కు చట్టం,పటిష్టంగా అమలయ్యేలా చూడాలని కోరుతూ మందమర్రి మండల ఎంఈఓ రాథోడ్ రమేష్ కి వినతి పత్రం అందజేసిన బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ బృందం.ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షులు గాజుల శంకర్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎండీ మాతిన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## కేబినెట్ పునర్వ్యవస్థీకరణ: అమిత్ షా ఉప ప్రధాని?

**మన దునియా,న్యూఢిల్లీ:జులై 09**



కేబినెట్ పునర్వ్యవస్థీకరణ: అమిత్ షా ఉప ప్రధాని?రానున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందు కేంద్ర కేబినెట్ విస్తరణ ఉంటుందని సంకేతాలు వెలువడుతున్నాయి. ఎన్డీఏ 4.0 లక్ష్యంగా ఈ మార్పులు జరుగుతాయని, హోంమంత్రి అమిత్ షాకు ఉప ప్రధాని పదవి దక్కవచ్చని ప్రచారం జరుగుతోంది. తెలుగు రాష్ట్రాల నుంచి రాజమండ్రి ఎంపీ పురందేశ్వరికి మంత్రి పదవి ఖాయమని అంటున్నారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, హర్దీప్ సింగ్ పురీ, పంకజ్ చౌదరి, హర్ష్ మల్హోత్రలు కూడా మంత్రివర్గం నుంచి తప్పించే అవకాశం ఉందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కొందరు మంత్రులను తప్పించి గవర్నర్లుగా పంపే అవకాశాలు కూడా ఉన్నాయని సమాచారం.

# పోక్సో కేసులో కీలక పరిణామం

**బండి భగీరథ్‌కు బెయిల్ మంజూరు**

**మన దునియా,హైదరాబాద్:జులై 09**

రాష్ట్రంలో తీవ్ర సంచలనం సృష్టించిన పోక్సో కేసులో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథకు లీగల్ పరంగా పెద్ద ఉపశమనం లభించింది. భగీరథ్ దాఖలు చేసిన రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు గురువారం ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో ఇరుపక్షాల సుదీర్ఘ వాదనలు విన్న అనంతరం హైకోర్టు తుది తీర్పును ప్రకటించారు. రూ.1 లక్ష చొప్పున రెండు వ్యక్తిగత పూచీకత్తులు సమర్పించాలని, కోర్టు విధించిన నిబంధనలకు కట్టుబడి ఉండాలని ఆదేశిస్తూ భగీరథ్‌కు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేశారు. అంతకుముందు పరీక్షలు రాసేందుకు లోయర్ కోర్టు వారం రోజుల పాటు తాత్కాలిక (ఇంటరిమ్) బెయిల్ ఇవ్వగా.. గడువు ముగిసిన తర్వాత ఆయన జూన్ 25న తిరిగి జైలులో లొంగిపోయారు. ఆ తర్వాత రెగ్యులర్ బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## పేదల కోసం ప్రభుత్వం పంపిణీ చేసిన పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేసిన వారిపై సీసీఎస్ బృందం మెరుపు దాడి


**-- 15 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం : పోలీస్ కమీషనర్ వెల్లడి**




నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఆదేశాల మేరకు , సి.సి.ఎస్ ఏసీపీ శ్రీశైలం , పర్యవేక్షణలో సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ డి. సాయినాథ్ , ఎస్ఐ మహేష్ మరియు సిబ్బంది గురువారం సాయంత్రం సమయంలో 5వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అజమ్ కాలనీలో మెరుపు దాడి నిర్వహించారు.దళారుల ద్వారా పేదలకు ప్రభుత్వం పంపిణీ చేసిన పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (పిడిఎస్) బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి , ఇతర ప్రాంతాలకు తరలించేందుకు ఒక ఇంట్లో నిల్వ ఉంచినట్లు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీలు చేపట్టగా , సుమారు 15 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు.ఈ వ్యవహారంలో అక్రమంగా బియ్యం నిల్వ చేసిన రహాన్ను అదుపులోకి తీసుకున్నారు. మరో నిందితుడు మోసిన్ పరారీలో ఉండగా , అతనిపై కూడా కేసు నమోదు చేసేందుకు , తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం ఐదవ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు కేసును అప్పగించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పేదలకు అందించే పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడం, నిల్వ చేయడం, తరలించడం లేదా విక్రయించడం చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని నిజామాబాద్ పోలీసులు హెచ్చరించారు. ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై ప్రజలు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు. వివరాలు గోపికంగా ఉంచబడతాయి. దగ్గర్లోని పోలీస్ స్టేషన్ లో కానీ లేదా 100 నెంబర్ కు కాల్ చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## బీపీతో ఇబ్బందిపడుతున్నారా?

రక్తపోటు రోగులు తరచుగా బలహీనతను అనుభవిస్తారు. అలాంటి సమయాల్లో అరటిపండు శరీరానికి ఫ్రక్టోజ్, గ్లూకోజ్ వంటి సహజ చక్కెర ద్వారా శక్తిని అందిస్తుంది. అరటిపండు.. ప్రతి సీజన్‌లో ప్రతిచోటా సులభంగా లభించే పండు. ఇది ఒక సూపర్ ఫుడ్. వైద్యుల నుండి డైటీషియన్ల వరకు అందరూ రోజూ తినాలని సిఫార్సు చేస్తారు. ముఖ్యంగా బిపి రోగులకు ఇది ఒక దివ్యౌషధం లాంటిది. బీపీ రోగులు రోజూ ఒక అరటిపండు తినాలని వైద్యులు సలహా ఇస్తారు. వైద్యులు ఇచ్చిన ఈ చిన్న సలహా అధిక రక్తపోటు రోగుల జీవితాన్ని మార్చగలదు. అయితే బీపీ ఉన్నవారికి అరటిపండు ఎందుకు అంత ప్రత్యేకమైనదో? అరటిపండులో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది సోడియంను సమతుల్యం చేస్తుంది. రక్తపోటును సహజంగా నియంత్రిస్తుంది. అధిక బీపీకి పొటాషియం సహజ శత్రువు అని వైద్యులు అంటున్నారు. ఒక మధ్య తరహా అరటిపండులో దాదాపు 422ఎస్త్ర పొటాషియం ఉంటుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ ఫిజియాలజీ-రీనల్ ఫిజియాలజీలో ప్రచురితమైన ఒక కొత్త అధ్యయనంలో అధిక పొటాషియం తీసుకోవడం అనుకరణ కాలియురేసిస్, నాట్రియురేసిస్, బీపీని గణనీయంగా తగ్గిస్తుందని కనుగొంది. ఎక్కువ సోడియంతో కూడా ప్రయోజనాలను పొందవచ్చు. రక్తపోటు రోగులు తరచుగా బలహీనతను అనుభవిస్తారు. అలాంటి సమయాల్లో అరటిపండు శరీరానికి ఫ్రక్టోజ్, గ్లూకోజ్ వంటి సహజ చక్కెర ద్వారా శక్తిని అందిస్తుంది. అది కూడా ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా. అందుకే దీనిని సూపర్ ఫుడ్ అని పిలుస్తారు. బీపీ రోగులకు ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. అరటిపండును ఒక పరిపూర్ణ ఆరోగ్య చిరుతిండిగా పరిగణిస్తారు. అరటిపండు రుచికరమైనది మాత్రమే కాదు తక్కువ కేలరీలు, అధిక పోషకాలు కలిగిన పండు కూడా. మీరు దీన్ని ఉదయం ఎప్పుడైనా తినవచ్చు. స్నాక్స్ సమయంలో లేదా నడక తర్వాత. దీనివల్ల శరీరానికి మంచి శక్తి, పోషకాలు లభిస్తాయి. అరటిపండ్లలో ఉండే విటమిన్ బి6, మెగ్నీషియం రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. ఒత్తిడిని తగ్గించడంలో కూడా సహాయపడతాయి. ప్రతిరోజూ ఒక అరటిపండు తినడం వల్ల మనసు కూడా రిలాక్స్‌గా ఉంటుంది. దీనివల్ల అనేక సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. అరటిపండులో ఉండే డైటరీ ఫైబర్ రక్తపోటును నియంత్రించడంలో సహాయపడటమే కాకుండా కొలెస్ట్రాల్‌ను సమతుల్యం చేస్తుంది. ఇది మీ గుండె ఆరోగ్యానికి బూస్టర్‌గా కూడా పనిచేస్తుంది.



# తెలంగాణ యూనివర్సిటీలో అరుణోదయ నాగన్న కు నివాళులు







**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి మండలం కేంద్రంలోని ఇటీవల మరణించిన కామ్రేడ్ అరుణోదయ నాగన్న కు తెలంగాణ యూనివర్సిటీ లో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ముందర పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ కామ్రేడ్ నాగన్న సమాజ మార్పుకు ప్రజాయుద్ధ పంథా మార్గమని, ప్రజల విముక్తి నూతన ప్రజాస్వామిక విప్లవంతోనే సాధ్యమని నమ్మి తాను ఎంచుకున్న రాజకీయాల పట్ల తుది శ్వాస వరకు అవిరామంగా కృషి చేశారనీ. కామ్రేడ్ అరుణోదయ నాగన్న తెలంగాణ ఉద్యమం నుండి నేడు మరణించే వరకు కూడా ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ తన పాటలతో ప్రజలను చైతన్యం చేశాడని, నిజామాబాద్ జిల్లా లో జరిగిన పి డి ఎస్ యూ మహాసభల్లో తన పాటలతో విద్యార్థులను ఉర్రూతలూగించాడని గుర్తు చేశారు, నేటి ఫాసిస్ట్ కాలంలో ప్రజల తరపు నిక్కచ్చిగా నిలబడిన కామ్రేడ్ అరుణోదయ నాగన్నను కోల్పోవడం విప్లవోద్యమానికి, భారత విప్లవ సాంస్కృతిక ఉద్యమానికి తీరని లోటనీ అన్నారు, నాగన్న ఆశయ సాధన కోసం ఆయన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి గౌతం రాజ్,జిల్లా నాయకులు రాకేష్,హుస్సేన్. నిఖిల్ నిజామాబాద్ నగర అధ్యక్షులు పవన్ , తే యూ నాయకులు దినేష్ కార్తీక్,జ్ఞానేశ్వర్, రోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అర్వింద్ కార్పొరేటర్లకు దిశ నిర్దేశం చేసిన ఎంపీ





**సర్ ప్రక్రియ లో అర్హత గల ఓటరు ఓటు హక్కును కోలో,కూడదు**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

సర్ ప్రక్రియ సమయంలో ఏ అర్హత గల ఓటరు కూడా తమ ఓటు హక్కును కోల్పో కూడదని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి అన్నారు. గురువారం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో సర్ పై కార్పొరేటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ... సర్ పై ప్రతి డివిజన్లో అవగాహన కల్పించి, ప్రజలకు అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించాలని కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలను కోరారు. ప్రక్రియలో ఏ అర్హత గల ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోకుండా ఉండేందుకు కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పూర్తి అప్రమత్తతతో పనిచేయాలని సూచించారు. ప్రతి డివిజన్లో ప్రజలకు అవగాహన కల్పించి, అవసరమైన సహాయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, జిల్లా అధ్యక్షుడు దినేష్ కుల చారి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి గోపీడీ శ్రావంతి రెడ్డి, ఇందూర్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు.

# అధికారులూ... జర కమలపూర్ గిరిజన గురుకుల ప్రతిభా కళాశాలపై దృష్టి సారించండి.

**తాగునీటి కోసం విద్యార్థినుల పడరాని పాట్లు**


**మౌలిక వసతుల కొరతతో తల్లిదండ్రుల ఆందోళన**

**ప్రవేశాలు రద్దు చేసుకునే ఆలోచన లో విద్యార్థులు**

**మన దునియా కమలాపూర్**

ప్రతిభావంతులైన గ్రామీణ విద్యార్థులకు ఉన్నత విద్య అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన కమలాపురం మహాత్మా జ్యోతిబా పూలే గిరిజన గురుకుల ప్రతిభా బాలికల కళాశాలలో మౌలిక వసతుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. ముఖ్యంగా తాగునీటి సమస్య రోజురోజుకు తీవ్రరూపం దాల్చడంతో విద్యార్థినులు నానా అవస్థలు పడుతున్నారు. కనీస అవసరమైన మంచినీరు కూడా అందుబాటులో లేకపోవడంతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుత విద్యా సంవత్సరంలో కమలాపురం, గాంధీనగర్ కేంద్రాల నుంచి ఎంపికైన సుమారు 80 మంది ఇంటర్మీడియట్ విద్యార్థినులతో పాటు అదే ప్రాంగణంలోని దాదాపు 800 మంది విద్యార్థినులు తాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సమాచారం. వసతి గృహంలో తాగునీరు, స్నానాలకు, ఇతర నిత్యావసరాలకు సరిపడా నీరు లేక విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు.పరిస్థితి రోజురోజుకూ దిగజారుతుండటంతో కొందరు తల్లిదండ్రులు తమ కుమార్తెల ప్రవేశాలను సైతం రద్దు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రతిభ ఉన్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఇలాంటి దుస్థితి ఉండడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు వెంటనే స్పందించి కళాశాల, వసతి గృహంలో శాశ్వత తాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు అన్ని మౌలిక వసతులను మెరుగుపరచాలని విద్యార్థినుల తల్లిదండ్రులు, ప్రజలు కోరుతున్నారు. సమస్యను నిర్లక్ష్యం చేయకుండా తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.





మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
జూలై । శుక్రవారం । 10 । 2026


# నిజామాబాద్ డివిజన్ పోలీస్ అధికారులతో నేరాల నియంత్రణ కోసం సమీక్ష సమావేశం పోలీస్ కమిషనర్






**రాబోయే పండుగల నేపథ్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు**

**రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి ప్రజలలో రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించాలి**

**నిజామాబాద్ డివిజన్ పోలీస్ అధికారులతో నేరాల నియంత్రణ కోసం సమీక్ష సమావేశం పోలీస్ కమిషనర్‌లి**

**రాబోయే పండుగల నేపథ్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు**

**రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి ప్రజలలో రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించాలి**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు , రెచ్చగొట్టే పోస్టులపై కఠిన చర్యలు పోలీసు సిబ్బందిలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించి, శాస్త్రీయ దర్యాప్తు సామర్థ్యాన్ని మెరుగుపర్చేందుకు నిర్వహిస్తున్న జోన్-2 బాసర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్-2026 పోటీలను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, గురువారం ప్రారంభించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్ గురువారం జోన్-2 బాసర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్-2026 పోటీలను ప్రారంభించారు. పోలీసు సిబ్బందిలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించడం, శాస్త్రీయ దర్యాప్తు సామర్థ్యాన్ని మెరుగుపరచడం ఈ పోటీల ముఖ్య ఉద్దేశ్యం. తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడో పోలీస్ డ్యూటీ మీట్లో భాగంగా నిజామాబాద్ కమిషనరేట్లో ఈ పోటీలు జరుగుతున్నాయి. నిజామాబాద్, జగిత్యాల, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన కానిస్టేబుళ్ల నుంచి సీఐల వరకు వివిధ విభాగాల పోలీసు అధికారులు, సిబ్బంది ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ దర్యాప్తు పద్ధతులను అవలంబించడం ప్రతి పోలీసు అధికారికి అత్యవసరమని పేర్కొన్నారు. విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యంతో పాటు నిరంతర సాధన అవసరమని చెప్పారు. పోలీసు సిబ్బందిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, రాష్ట్ర స్థాయిలో మెరుగైన ప్రతిభ కనబరిచేలా తీర్చిదిద్దడమే డ్యూటీ మీట్ ప్రధాన ఉద్దేశమన్నారు. పోటీల్లో భాగంగా నేరస్థల పరిశీలన, క్లూస్ సేకరణ, శాస్త్రీయ దర్యాప్తు, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్, కంప్యూటర్స్, డాగ్ స్క్వాడ్, ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ, పేలుడు పదార్థాల గుర్తింపు, నార్కోటిక్స్, ఫోరెన్సిక్ మెడిసిన్ తదితర అంశాల్లో ఎంపిక పరీక్షలు నిర్వహించారు. ఈ పోటీలు రెండు రోజుల పాటు కొనసాగనున్నాయి. శాస్త్రీయ దర్యాప్తు, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్, కంప్యూటర్స్, డాగ్ స్క్వాడ్, ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ, పేలుడు పదార్థాల గుర్తింపు, నార్కోటిక్స్, ఫోరెన్సిక్ మెడిసిన్ తదితర అంశాల్లో ఎంపిక పరీక్షలు నిర్వహించారు. ఈ పోటీలు రెండు రోజుల పాటు కొనసాగనున్నాయి. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) ఎన్. శుభం ప్రకాష్, ఏసీపీలు ప్రకాష్ యాదవ్, రాజశేఖర్, శ్రీశైలం, గురునాయుడు, నరేందర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నాగేంద్రబాబు, అలాగే నిజామాబాద్, జగిత్యాల, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# చావో రేవో పోరులో టాస్ గెలిచిన టీమిండియా.. సిరీస్ ఆశల కోసం జట్టులో కీలక మార్పులు

**ఇంగ్లండ్‌తో నాలుగో టీ20లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్**

**సిరీస్‌లో 2-0తో వెనుకబడిన టీమిండియాకు ఇది డూ ఆర్ డై మ్యాచ్**

**గాయాల కారణంగా హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి ఔట్**

**వారి స్థానంలో వాషింగ్టన్ సుందర్, ప్రసిద్ధ్ కృష్ణ జట్టులోకి**

**భారత ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌కు ఇది 100వ టీ20 అంతర్జాతీయ మ్యాచ్**

ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ఇప్పటికే 2-0తో వెనుకబడిన భారత జట్టు, సిరీస్‌లో నిలవాలంటే తప్పక గెలవాల్సిన నాలుగో మ్యాచ్‌కు సిద్ధమైంది. బ్రిస్టల్‌లోని కౌంటీ గ్రౌండ్‌లో గురువారం జరుగుతున్న ఈ కీలక పోరులో భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. సిరీస్ ఆశలు సజీవంగా ఉంచుకోవాలంటే ఈ మ్యాచ్‌లో గెలుపు టీమిండియాకు అత్యంత కీలకం. ఈ మ్యాచ్ కోసం భారత జట్టులో రెండు తప్పనిసరి మార్పులు చోటుచేసుకున్నాయి. గత మ్యాచ్‌లో ఆడిన పేసర్ హర్షిత్ రాణా, స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి తొడ కండరాల గాయాల (హ్యామ్‌స్ట్రింగ్) కారణంగా ఈ మ్యాచ్‌కు దూరమయ్యారు. వారి స్థానంలో ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్, పేసర్ ప్రసిధ్ కృష్ణ తుది జట్టులోకి వచ్చారు. ఈ మ్యాచ్ భారత స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌కు ఎంతో ప్రత్యేకం. ఇది అతనికి 100వ అంతర్జాతీయ టీ20 మ్యాచ్ కావడం విశేషం. టాస్ గెలిచిన అనంతరం కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మాట్లాడుతూ, "ఇది మాకు కచ్చితంగా గెలవాల్సిన మ్యాచ్, మేము అదే పట్టుదలతో ఆడతాము. మా జట్టులో దూకుడుకు కొదవలేదు, కానీ ప్రణాళికలను ఆశించిన స్థాయిలో అమలు చేయలేకపోయాము. ఈరోజు ఒక కొత్త ఆరంభం. కుర్రాళ్లంతా మంచి ఉత్సాహంతో ఉన్నారు. మేము సానుకూల దృక్పథంతో ఆడాలనుకుంటున్నాం, కానీ పరిస్థితులను కూడా అంచనా వేయాలి. వికెట్ స్వభావానికి, గాలి వేగానికి అనుగుణంగా ఆడితే కచ్చితంగా మంచి ఫలితాలు సాధిస్తాం" అని ధీమా వ్యక్తం చేశాడు. మరోవైపు, ఇంగ్లండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ మాట్లాడుతూ.. తాము కూడా టాస్ గెలిస్తే బ్యాటింగ్ ఎంచుకునేవాళ్లమని చెప్పాడు. "పిచ్‌పై పచ్చిక సమానంగా ఉంది. గత మ్యాచ్‌లో మేము అద్భుతంగా ఆడాము, పరిస్థితులకు త్వరగా అలవాటుపడ్డాం. జట్టులో సమన్వయం బాగుంది. ఈ మ్యాచ్ గెలిచి సిరీస్‌ను కైవసం చేసుకోవాలనుకుంటున్నాం. గత మ్యాచ్ ప్రదర్శననే పునరావృతం చేస్తాం" అని తెలిపాడు. ఇంగ్లండ్ జట్టులో లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ లియామ్ డాసన్ స్థానంలో లెగ్ స్పిన్నర్ రెహాన్ అహ్మద్‌కు చోటు కల్పించారు.

తుది జట్లు:

భారత్: అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), తిలక్ వర్మ, శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, ప్రిన్స్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ. ఇంగ్లండ్: ఫిలిప్ సాల్ట్, జోస్ బట్లర్ (వికెట్ కీపర్), హ్యారీ బ్రూక్ (కెప్టెన్), జాకబ్ బెథెల్, టామ్ బాంటన్, శామ్ కర్రన్, విల్ జాక్స్, రెహాన్ అహ్మద్, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్, జోష్ టంగ్.



# కెప్టెన్సీ, వైస్ కెప్టెన్సీ వాళ్లిద్దరికీ రక్షణ కవచంలా మారాయి: మహ్మద్ కైఫ్



భారత మాజీ ఆటగాడు మహ్మద్ కైఫ్, టీమిండియా టీ20 జట్టు యాజమాన్యంపై, ముఖ్యంగా కెప్టెన్సీ ఎంపికలపై తీవ్ర విమర్శలు చేశాడు. శ్రేయస్ అయ్యర్‌ను కెప్టెన్‌గా, తిలక్ వర్మను వైస్ కెప్టెన్‌గా నియమించడం వల్లే వారు జట్టులో "తప్పించలేని" ఆటగాళ్లుగా మారిపోయారని, ఇది సంజూ శాంసన్ వంటి ఫామ్‌లో ఉన్న ఆటగాడికి అన్యాయం చేస్తోందని ఆరోపించాడు. ఐర్లాండ్‌తో 0-2 తేడాతో సిరీస్ కోల్పోయి, ప్రస్తుతం ఇంగ్లండ్‌తో సిరీస్‌లోనూ 0-2తో వెనుకబడిన నేపథ్యంలో కైఫ్ ఈ వ్యాఖ్యలు చేశాడు. తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ, ఫామ్ ఆధారంగా చూస్తే శ్రేయస్, తిలక్ వర్మలకు తుది జట్టులో స్థానం గ్యారెంటీ కాదని, అయితే కెప్టెన్సీ, వైస్ కెప్టెన్సీ పదవులు వారికి రక్షణ కవచంలా మారాయని విశ్లేషించాడు. ఈ కారణంగానే సంజూ శాంసన్‌తో పాటు అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ వంటి యువ ఆటగాళ్లకు అవకాశాలు దక్కడం లేదని అన్నాడు. ఇటీవలి కాలంలో టీ20 జట్టులో సభ్యుడు కూడా కాని శ్రేయస్ అయ్యర్‌ను నేరుగా కెప్టెన్‌గా ఎలా నియమిస్తారని కైఫ్ ప్రశ్నించాడు. భారత క్రికెట్ చరిత్రలో ఇలాంటి నిర్ణయం ఎప్పుడూ జరగలేదని గుర్తుచేశాడు. అయ్యర్‌ను నేరుగా కెప్టెన్ చేయకుండా, జట్టులోకి నెమ్మదిగా తీసుకొచ్చి ఉంటే ఇతర ఆటగాళ్లకు మెరుగైన అవకాశాలు లభించేవని అభిప్రాయపడ్డాడు. టీ20 ప్రపంచకప్ గెలిచిన సూర్యకుమార్ యాదవ్ స్థానంలో శ్రేయస్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టినప్పటికీ, ఇప్పటివరకు ఒక్క విజయాన్ని కూడా అందించలేకపోయాడు. కైఫ్ వ్యాఖ్యలు పరోక్షంగా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, సెలెక్టర్ల నిర్ణయాలను ప్రశ్నించేలా ఉన్నాయని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు.

# అతడ్ని తొలగించండి".. బెన్ స్టోక్స్ పోస్ట్‌తో కలకలం!

స్టోక్స్ రిటైర్మెంట్ వీడియోపై ఈసీబీకి ఐసీసీ నోటీసులు

"ఝుఎని ప్త్రుఅఎ" అంటూ స్టోక్స్ సంచలన పోస్ట్

మ్యాచ్ జరుగుతుండగా డ్రెస్సింగ్ రూమ్ ఫుటేజ్ విడుదల

ఐసీసీ యాంటీ కరప్షన్ నిబంధనల ఉల్లంఘన ఆరోపణలు

స్టోక్స్ వ్యాఖ్యలతో రాజుకున్న కొత్త వివాదం

ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ బెన్ స్టోక్స్ సోషల్ మీడియాలో చేసిన ఒకే ఒక్క పోస్ట్ ఇప్పుడు క్రికెట్ ప్రపంచంలో కలకలం రేపింది. "అతడ్ని తొలగించడండి" అంటూ అతను పెట్టిన రెండే పదాల కామెంట్ పెద్ద దుమారానికి దారితీసింది. తన రిటైర్మెంట్ వీడియో విషయంలో ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు (ఈసీబీ)పై ఐసీసీ విచారణ జరుపుతోందన్న వార్తలపై స్టోక్స్ ఈ విధంగా ఘాటుగా స్పందించాడు. ఇటీవల న్యూజిలాండ్‌తో జరిగిన ట్రెంట్ బ్రిడ్జ్ టెస్టు సందర్భంగా అంతర్జాతీయ క్రికెట్‌కు స్టోక్స్ రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, మ్యాచ్ నాలుగో రోజు ఆట జరుగుతుండగానే, డ్రెస్సింగ్ రూమ్‌లో సహచరులకు ఈ విషయం చెబుతున్న భావోద్వేగ వీడియోను ఈసీబీ సోషల్ మీడియాలో విడుదల చేసింది. దీనిపై అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) తీవ్రంగా స్పందించింది. మ్యాచ్ జరుగుతుండగా డ్రెస్సింగ్ రూమ్ నుంచి ఆడియోతో కూడిన వీడియోను ప్రసారం చేయడం ఐసీసీ నిబంధనలను ఉల్లంఘించడమేనని ఆరోపిస్తూ ఈసీబీకి నోటీసులు జారీ చేసింది. ఐసీసీ యాంటీ-కరప్షన్ నిబంధనలలో భాగంగా ప్లేయర్స్ అండ్ మ్యాచ్ అఫీషియల్స్ ఏరియాస్ (ౙమీూూ) రూల్స్ చాలా కఠినంగా ఉంటాయి. మ్యాచ్ సమయంలో డ్రెస్సింగ్ రూమ్‌లో ఎలాంటి రికార్డింగ్ పరికరాలను అనుమతించరు. ఈసీబీ ఈ నిబంధనలను ఉల్లంఘించిందని ఐసీసీ భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈసీబీపై ఐసీసీ విచారణ జరుపుతోందన్న వార్తను రీపోస్ట్ చేసిన స్టోక్స్, దానికి  అని క్యాప్షన్ జోడించాడు. స్టోక్స్ ఈ వ్యాఖ్య ఎవరిని ఉద్దేశించి చేశాడనే దానిపై సోషల్ మీడియాలో పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. ఈసీబీలోని ఎవరో అధికారిపై అసంతృప్తితో ఈ వ్యాఖ్య చేశాడా, లేక సరదాగా అన్నాడా అనే దానిపై ఊహాగానాలు మొదలయ్యాయి. ప్రస్తుతం ఈ వివాదంపై ఐసీసీ గానీ, ఈసీబీ గానీ అధికారికంగా స్పందించలేదు. మరోవైపు, పాకిస్థాన్‌తో త్వరలో జరగనున్న సిరీస్ కోసం ఇంగ్లండ్ కొత్త టెస్ట్ కెప్టెన్ వేటలో ఉంది.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# బిగ్ బాస్ 10 తెలుగు సీజన్... ఈసారి కంటెస్టెంట్స్ వీళ్లేనా..?



తెలుగు బుల్లితెరపై అత్యంత ప్రజాదరణ పొందిన రియాలిటీ షో 'బిగ్ బాస్' 10వ సీజన్‌కు రంగం సిద్ధమవుతోంది. గత సీజన్ల తరహాలోనే ఈసారి కూడా కింగ్ అక్కినేని నాగార్జున హోస్ట్‌గా వ్యవహరించనున్నారు. ఇప్పటికే ఈ సీజన్‌కు సంబంధించి నిర్వాహకులు టీజర్‌ను విడుదల చేయడంతో అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. ఈ మైలురాయి సీజన్‌ను 'దశావతారం' అనే వినూత్న థీమ్‌తో నిర్వహించబోతున్నట్లు సమాచారం."గేమ్‌లో ఛాలెంజ్ కాదు, గేమే ఒక ఛాలెంజ్" అనే ట్యాగ్‌లైన్‌తో విడుదలైన ప్రోమో, ఈసారి పోటీ మరింత రసవత్తరంగా సాగనుందనే సంకేతాలను ఇస్తోంది. గత సీజన్లలో 16 నుంచి 22 మంది వరకు కంటెస్టెంట్లు పాల్గొనగా, 'దశావతారం' థీమ్‌కు అనుగుణంగా ఈసారి కేవలం 10 మందితోనే షోను నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. పోటీదారుల జాబితాపై నిర్వాహకులు ఇంకా అధికారిక ప్రకటన చేయనప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం కొన్ని పేర్లు విస్తృతంగా ప్రచారమవుతున్నాయి. నటి జ్యోతి, దీపికా రంగరాజు, ఉప్పల్ బాలు, కల్యాణ్, పల్లవి గౌడ, ఎక్స్‌ప్రెస్ హరి, తేజస్విని గౌడ, రాకింగ్ రాకేష్, పండు మాస్టర్, చంద్రహాస్ వంటి ప్రముఖులు ఈ జాబితాలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం సన్నాహక దశలో ఉన్న ఈ షో ఆగస్టు లేదా సెప్టెంబర్ నెలలో ప్రారంభమయ్యే అవకాశం ఉంది. అయితే, ప్రచారంలో ఉన్న కంటెస్టెంట్ల పేర్లు, షో ప్రారంభ తేదీపై నిర్వాహకుల నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# 'మైసా' కోసం రష్మిక సాహసం.. అండర్‌వాటర్‌లో భారీ ఫైట్!

'మైసా' చిత్రం కోసం అండర్‌వాటర్ ఫైట్ పూర్తి చేసిన రష్మిక


ఇండియన్ సినిమాలో ఇదే తొలి ఫిమేల్ అండర్‌వాటర్ ఫైట్ సీక్వెన్స్

డూప్ లేకుండా రెండు రోజుల్లో 20 గంటల పాటు చిత్రీకరణ

తన కెరీర్‌లోనే ఇది అత్యంత సవాలుతో కూడిన పని అన్న నటి

గిరిజన యువతి పాత్రలో యాక్షన్ థ్రిల్లర్‌తో రానున్న రష్మిక

ప్రముఖ కథానాయిక రష్మిక మందన్న తన తదుపరి చిత్రం 'మైసా' కోసం ఒక అరుదైన సాహసాన్ని ప్రదర్శించారు. భారతీయ చలనచిత్ర చరిత్రలో తొలిసారిగా ఒక కథానాయిక నీటి అడుగున భారీ యాక్షన్ సీక్వెన్స్‌ను పూర్తి చేయడం విశేషం. ఈ ఉత్కంఠభరిత ఘట్టాన్ని ఎటువంటి డూప్ సహాయం తీసుకోకుండా రష్మిక స్వయంగా పూర్తిచేయడం గమనార్హం.ఈ విషయాన్ని తెలియజేస్తూ రష్మిక గురువారం సోషల్ మీడియా వేదికగా ఒక ఆసక్తికర పోస్ట్‌ను పంచుకున్నారు. "నా కెరీర్‌లో ఇంతకంటే సవాలుతో కూడిన పని ఇప్పటివరకు చేయలేదు. ఈ చిత్రం కోసం మేం ఎంతో శ్రమిస్తున్నాం, ఇదే నాకు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తోంది" అని పేర్కొంటూ స్విమ్మింగ్ పూల్‌లో ఉన్న ఒక చిత్రాన్ని షేర్ చేశారు. రెండు రోజుల వ్యవధిలో దాదాపు 20 గంటల పాటు నీటి అడుగున ఈ హై-ఇంటెన్సిటీ ఫైట్ సీక్వెన్స్‌ను చిత్రీకరించినట్లు చిత్ర బృందం వెల్లడించింది.రవీంద్ర పుల్ల దర్శకత్వంలో 'మైసా' చిత్రం ఒక ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది. గిరిజన నేపథ్యంతో సాగే ఈ కథలో రష్మిక ఒక గోండు గిరిజన యువతిగా అత్యంత శక్తివంతమైన పాత్రలో కనిపించనున్నారు. "భారతీయ యాక్షన్ సినిమాలలో ఇది ఒక నూతన అధ్యాయం" అని చిత్ర నిర్మాణ సంస్థ అన్‌ఫార్ములా ఫిల్మ్స్ పేర్కొంది. ఈ విశిష్ట పాత్ర కోసం రష్మిక బ్యాంకాక్‌లో ప్రత్యేకంగా స్టంట్ శిక్షణ కూడా పొందారు. ఈ సినిమా టీజర్ అప్‌డేట్‌ను త్వరలోనే వెల్లడించనున్నట్లు, ఈ ఏడాదే చిత్రాన్ని థియేటర్లలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది.




# విజయ్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్.. 'జన నాయగన్' వచ్చేస్తున్నాడు!

తమిళనాడు ముఖ్యమంత్రి, నటుడు విజయ్ నటించిన 'జన నాయగన్' చిత్రం విడుదలకు సంబంధించి నెలకొన్న సందిగ్ధతకు త్వరలోనే తెరపడే సూచనలు కనిపిస్తున్నాయి. దాదాపు ఏడు నెలల సుదీర్ఘ ఆలస్యం తర్వాత ఈ సినిమా సెన్సార్ ప్రక్రియను పూర్తి చేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. జులై 24న సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని ఓ కెనడా డిస్ట్రిబ్యూషన్ సంస్థ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో ఈ ప్రచారానికి మరింత బలం చేకూరింది.కెనడాకు చెందిన యార్క్ సినిమాస్ అనే డిస్ట్రిబ్యూషన్ సంస్థ నిన్న 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఓ పోస్ట్ చేసింది. "ఎట్టకేలకు! మన దళపతి విజయ్ 'జన నాయగన్'తో వెండితెరపై మంటలు పుట్టించడానికి సిద్ధంగా ఉన్నారు. కెనడాలో యార్క్ సినిమాస్ విడుదల చేస్తోంది. జులై 24 నుంచి థియేటర్లలోకి వస్తోంది. టికెట్ల కోసం వేచి ఉండండి" అని పేర్కొంది. చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించనప్పటికీ, ఈ పోస్ట్‌తో సినిమా విడుదలపై అంచనాలు భారీగా పెరిగాయి.


పూర్తయిన సెన్సార్ ప్రక్రియ

మరోవైపు 'జన నాయగన్' సెన్సార్ ప్రక్రియ దాదాపుగా ముగింపు దశకు చేరుకుందని కోలీవుడ్ వర్గాల సమాచారం. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) సూచించిన మార్పులన్నింటినీ చిత్ర బృందం పూర్తి చేసిందని, శుక్రవారం నాటికి సెన్సార్ సర్టిఫికెట్ కూడా చేతికి అందవచ్చని తెలుస్తోంది. సర్టిఫికెట్ రాగానే నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ అధికారికంగా విడుదల తేదీని ప్రకటించే అవకాశం ఉంది. ఇప్పటికే ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్లకు జులై 24 విడుదలకు సిద్ధంగా ఉండాలని సమాచారం అందించినట్లు చెబుతున్నారు. ఒకవేళ ఏమైనా మార్పులు జరిగితే, ఒకరోజు ముందుగా అంటే జులై 23న కూడా సినిమాను విడుదల చేసే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు తెలుస్తోంది.

ఏడు నెలల వివాదాలు.. ఆలస్యం

విజయ్ రాజకీయాల్లోకి రాకముందు నటిస్తున్న చివరి చిత్రంగా ప్రచారం పొందిన 'జన నాయగన్' వాస్తవానికి జనవరి 9న విడుదల కావాల్సి ఉంది. అయితే 2025 డిసెంబర్‌లో సెన్సార్ కోసం పంపినప్పటి నుంచి ఈ సినిమాకు కష్టాలు మొదలయ్యాయి. తొలుత ఎగ్జామినింగ్ కమిటీ కొన్ని మార్పులు సూచించింది. వాటిని సరిచేసి మళ్లీ పంపగా, ఈసారి కమిటీలోని ఓ సభ్యుడు చిత్రంలోని కొన్ని సన్నివేశాలు ప్రజా మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని ఫిర్యాదు చేయడంతో ప్రక్రియ నిలిచిపోయింది. తమిళనాడు ఎన్నికల ముందు సినిమా విడుదలైతే విజయ్‌కు రాజకీయంగా లబ్ధి చేకూరుతుందని కూడా ఆరోపణలు వచ్చాయి.ఈ వివాదంపై నిర్మాణ సంస్థ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించినా ఫలితం లేకపోయింది. దీంతో పిటిషన్‌ను వెనక్కి తీసుకుని, రివైజింగ్ కమిటీకి సినిమాను పంపేందుకు అంగీకరించింది. ఈ గందరగోళం మధ్యలోనే ఏప్రిల్‌లో సినిమా హై-డెఫినిషన్ కాపీ ఆన్‌లైన్‌లో లీక్ కావడం పెను సంచలనం సృష్టించింది. ఈ లీక్ వ్యవహారంలో ఓ ఫ్రీలాన్స్ ఎడిటర్ సహా పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. పైరసీ వెబ్‌సైట్ల నుంచి తొలగించేలోపే దాదాపు 1.2 కోట్ల మంది ఈ సినిమాను చూశారని ప్రాసిక్యూషన్ ఇటీవల కోర్టుకు తెలిపింది. ఇన్ని అడ్డంకులను దాటుకుని ఇప్పుడు సినిమా విడుదలకు సిద్ధమవుతుండటంతో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.






# అఖిల్ 'లెనిన్' రేపు విడుదలకు సిద్ధం.. సెన్సార్ పనులు పూర్తి

అక్కినేని అఖిల్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం 'లెనిన్' విడుదలకు సిద్ధమైంది. ఈ సినిమా తాజాగా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని యూ/ఏ (ఖ/ూా) సర్టిఫికెట్‌ను పొందింది. మేకర్స్ ప్రకటించిన ప్రకారం, ఈ చిత్రం రేపు (జులై 10) ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.ఈ చిత్రంలో అఖిల్ సరసన భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటించింది. బ్రహ్మానందం, శివాజీ, సునీల్, గెటప్ శ్రీను తదితరులు కీలక పాత్రలు పోషించారు. మురళీ కిశోర్ అబ్బూరు దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి తమన్ సంగీతం అందించాడు. భారీ బడ్జెట్‌తో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, అక్కినేని నాగార్జున సంయుక్తంగా ఈ సినిమాను నిర్మించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌లకు మంచి స్పందన వచ్చింది. ఇందులో భారీ యాక్షన్ సన్నివేశాలు, ఉత్కంఠభరితమైన ఎపిసోడ్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. సెన్సార్ పూర్తి కావడంతో చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. అక్కినేని అభిమానుల్లో, ప్రేక్షకుల్లో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com